
ప్రజాశక్తి
గురువారం 30 మే 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఆరోగ్య కేంద్రంలో పరిశీలన

నెల్లూరు :జిల్లా మలేరియా అధికారిణి ఈ. హుసేనమ్మ పట్టణం లోని సుబేదార్ పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించి ల్యాబ్ ను పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్ రికార్డులు, రిజిస్టర్లు, రక్త పూతల సేకరణ, రక్త పరీక్షలను పరిశీలించి సూచనలు చేవారు. ఆస్పత్రిలో సమావేశం నిర్వహించి ఆసుపత్రి సిబ్బందికి, వచ్చిన రోగులకు ఆరోగ్య విద్య ద్వారా దోమల నివాస ప్రాంతాల గురించి వివరించారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు కత్రిమ నీటి నిల్వలు కొబ్బరి బొండాలలో, వాడని రోళ్ళలో, సగం పగిలిన కుండలలో, వాడని టైర్లలో, ప్లాస్టిక్ గ్లాస్ లలో, పూల కుండీలలో, ఇంటి పరిసరాలలో వాడని డబ్బాలలో , డ్రమ్ములలో నీరు ఉన్నయెడల దోమలు గ్రుడ్లు పెట్టి తమ సంతానోత్పత్తి దోహదపడుతాయన్నారు. ఇలా దోమలు పెరగకుండా ప్రజలు కత్రిమ నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా తగిన చర్యలు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.



'జక్కా' శ్రామిక ప్రజల పోరాట యోధుడు..!

- ◆సాంస్కృతిక రంగంలో ఉద్యమం రావాలి
- ◆వెంకయ్య వర్ధంతి సభలో వి.శ్రీనివాసరావు
- ◆స్మారక హాల్‌ను ప్రారంభించిన పి.మధు



సభలో మాట్లాడుతోన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జక్కా వెంకయ్య శ్రామిక ప్రజల పోరాట యోధుడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. జెట్టి శేషారెడ్డి భవన్‌లో జక్కా వెంకయ్య పేరుతో నిర్మించిన స్మారక హాల్‌ను బుధవారం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన ట్రస్ట్ ఛైర్మన్ పి.మధు ప్రారంభించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ జక్కా వెంకయ్య, డాక్టర్ శేషారెడ్డిలు ఉమ్మడి ఆశయాలతో . విప్లవసాధన కోసం పనిచేశారన్నారు. ఉన్నతమైన సమాజం కోసం చివరి వరకు పనిచేశాన్నారు. ఆయన పేరుతో మంచి హాల్ నిర్మాణం చేశారని అభినందించారు. తరాలు గుర్తుపెట్టుకునే వ్యక్తి జక్కా వెంకయ్య అన్నారు. నెల్లూరులో జరిగిన ఉద్యమాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. సిద్ధాంతాన్ని ఆచరణతో మేళవించడం మంచి ఫలితాలు సాధించాలని చెప్పిన వ్యక్తి అన్నారు. అత్యంత నిపుణుడైన విప్లవకారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. పోరాటాల్లో అందరికన్నా ముందుండి నడిపించడంలో దిట్ట అన్నారు.



జక్కా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆయనను శ్రామిక ప్రజల పోరాట యోధుడుగా చెప్పొచ్చున్నారు. పోరాట యోధుడే కాదని, గొప్ప మానవతావాది అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడ్డప్పుడు, విపత్తుల సమయంలోనూ, దగ్గరుండి వారిని ఆదుకోడానికి వివిధ రూపాల్లో సహాయ పడేవారన్నారు. నెల్లూరు తోపాటు, అనేక జిల్లాలో జరిగిన విపత్తుల్లోనూ ఆయన సేవ చేశారని గుర్తు చేశారు. ఆయన వ్యక్తిగత జీవిత నిరాడంబరంగాఉండే వారన్నారు. చెక్క బండిపై మైక్ పెట్టుకొని ఎన్నికల్లో పోటీచేసి గెలిచారన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి జీవితాన్ని విప్లవానికి అంకితం చేశారన్నారు. సాంస్కృతిక రంగంలో పెద్ద ఉద్యమం రావాల్సి ఉందన్నారు. ఈ కేంద్రం అందుకు ఆదర్శంగా నిల వాలన్నారు. సేవ, సంస్కృతికి అనుగుణంగా కృషి జరగాలన్నారు. బాలోత్సవాలు, కళారూపాలు, దేశ భక్తి భావాలు, అభ్యుదయ బావాలు చిన్నారుల్లో నింపేలా చూడాలనన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఈ విజ్ఞాన కేంద్రాలు పనిచేయాలన్నారు. జెట్టి శేషారెడ్డి కేంద్రంలో జక్కా వెంకయ్య హాల్ నిర్మాణంతో సముచిత స్థానం కల్పించా రన్నారు. సమాజ మార్పుకోసం ఇద్దరు వ్యక్తులు పనిచేశారన్నారు. నేడు ఆయన 6వ వర్ధంతి జరుపుకుంటున్నామని కొందరు పుడుతూ, చనిపోతూ ఉంటారని తరాలు గుర్తుపెట్టుకునేలా జక్కా వెంకయ్య జీవిం చారన్నారు. . ఆదర్శ కమ్యూనిస్టుగా వెంకయ్యను చెప్పుకోవచ్చునన్నారు. మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ పి.మధు మాట్లాడుతూ . జక్కా వెంకయ్య నెల్లూరు జిల్లా పేద ప్రజలు, కార్మికులు, కర్షకులు, కష్టజీవుల కోసం 70 సంవత్సరాలు పనిచేశారన్నారు. నిస్వార్థ ప్రజాసేవకునిగా తన జీవిత కాలం పనిచేశారన్నారు. దళితులు, గిరిజనులు, పేదలకు న్యాయం జరగడానికి ఆయన చేసిన కృషి ఇప్పటికీ నెల్లూరు జిల్లాలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. నెల్లూరు జిల్లాలో జరిగిన భూ పోరాటాలు, సామాజిక ఉద్యమాలు ఆయన నిర్వహించిన తీరు ఆచరణాత్మకమన్నారు. నెల్లూరులో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమం వెనుకుండి నిర్వహించారన్నారు.



జక్కా వెంకయ్య హాలును ప్రారంభిబిస్తున్న పి. మధు

నెల్లూరులో ఆయన పేరుపై చక్కటి హాల్ నిర్మాణం జరిగిందన్నారు. ఈ విజ్ఞాన కేంద్రంలో నిత్యం విద్యార్థులు, యువకులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా నిర్వహించాలన్నారు. డాక్టర్ జెట్టి శేషారెడ్డి జిల్లాలో పేదలకు వైద్యం అందించి ప్రజా డాక్టర్‌గా నిలిచిపోయారన్నారు. జక్కా వెంకయ్య పేద ప్రజల కోసం పనిచేసి ప్రజల మనిషిగా ఉన్నారన్నారు. నేటితరం నేతలకు ఆయన ఆదర్శప్రాయులన్నారు. ఒక ప్రజా ప్రతినిధి ఎలా ఉండాలో జక్కా వెంకయ్య జీవన శైలిని చూసి నేర్చుకోవాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర కమిటీ తరపున నివాళి అర్పించారు. ఈ సభకు జెవిస్ ట్రస్ట్ ఛైర్మన్ చంద్ర రాజగోపాల్ అధ్యక్షత వహించారు. మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, మూలె వెంగయ్య, జక్కా శేషమ్మ, ట్రస్ట్ కన్వీనర్ బోగేశ్వరరావు పాల్గొన్నారు.

కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం : కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా జిల్లా ఎన్నికల అధికారులతో ఎన్నికల ఓట్ల లెక్కింపు, లా అండ్ ఆర్డర్ సమస్యలు తదితర అంశాలపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి హరినారాయన్ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ లో 8 నియోజకవర్గాలు ఉన్నాయని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ప్రియదర్శిని కాలేజీలో ఓట్ల లెక్కింపునకు వెయ్యి మంది సిబ్బందిని నియమించామన్నారు.కౌంటింగ్ కేంద్రాల్లో ఇంటర్నెట్ సౌకర్యం,సీ.సీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్‌కు రక్షణకు 3 అంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కౌంటింగ్ కు అవసరమైన సిబ్బందిని మొదటి కేటాయించడానికి మొదటి విడత ర్యాండ మైజేషన్ ను చేశామన్నారు.రెండవ విడత ర్యాండ మైజేషన్ 3వ తేదీన చేపడతామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ 4వ తేదీ సాయంత్రం 4గంటల కు పూర్తి అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రిటర్నింగ్ అధికారులు సేదు మాధవన్, వికాస్ మర్మత్, విద్యాధరి, మధులత,శీనా నాయక్, చిన్న ఓబులేషు, ప్రేమ్ కుమార్,మలోల తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు.

రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం సాయంత్రం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పరిశీలించుకునేందుకు వచ్చిన ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబం ధించిన ఒక రాజకీయ పార్టీ ప్రతినిధితో కలిసి ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పర్యవేక్షిస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. నెల్లూరు సిటీ, కోవూరు, కందుకూరు రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్ ఉన్నారు.



మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న పోలీసులు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి - లింగసముద్రం

జూన్ 4 కౌంటింగ్ రోజున పార్టీ నాయకులు,అభిమానులు ఎలాంటి ర్యాలీలు గానీ, మీటింగులు గానీ నిర్వహించరాదని శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని గుడ్లూరు సిఐ సుబ్బారావు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం సిఐ ఆధ్వర్యంలో లింగసముద్రం ఎస్ఐ బాజిబాబు,స్పెషల్ పార్టీ సిబ్బంది తో కలిసి పెదపవని, లింగసముద్రం గ్రామాల్లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించినారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ చెప్పారు.

పేద పిల్లలకు శ్రీనాథ్ రెడ్డి చేయూత



చెక్కు అందజేస్తున్న శ్రీనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-మనుబోలు :చిన్నతనంలోనే తండ్రి దూరమై ఏ అండ ఆదరణ లేక పూట గడవడమే కష్టంగా ఉన్నా... బతుకుని లాగుతున్న ఇద్దరు పేద పిల్లలను శ్రీ సేవానాథమ్ ట్రస్ట్ ఫౌండర్ మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి చేరదీశాడు. తన చేయూతను అందించాడు. తన సొంత ఖర్చులతో చదివించేందుకు పూనుకున్నాడు. మంగళవారం మనుబోలులోని ఓ ప్రయివేటు పాఠశాలలో వీరిని అడ్మిషన్ చేయించారు. ఇంకా ఉద్యోగం వచ్చేవరకు తనదే బాధ్యతని ఆయన తెలిపారు. మనుబోలుకి చెందిన కోసూరు మహేష్, గుండెపోటుతో మరణించాడు. ఆ కుటుంబం వీధిన పడింది. కాంద్రాతి మహేష్ రైలు ప్రమాదంలో చనిపోయాడు. వీరి పరిస్థితి అంతే. పిల్లలను చదివించాలంటే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా శ్రీనాథ్ రెడ్డి తెలుసుకొని వారికి అండగా నిలిచాడు. కోసూరు మహేష్ కుమారుడు వెంకట్ సాత్విక్ ను కాంద్రాతి మహేష్ కుమారుడైన త్రిలోక్ ను చదివించేందుకు శ్రీనాథ్ రెడ్డి దత్తత తీసుకున్నాడు. వారు ఎంతవరకు చదివిస్తారో అంతవరకు చదివిస్తానని తెలిపారు. ట్రస్ట్ సభ్యులు మాచిరెడ్డి యువత మాట్లాడుతూ శ్రీనాథ్ రెడ్డి గొప్ప హృదయం గల వ్యక్తి అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని తాము సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. మాట్లాడారు. ట్రస్ట్ సభ్యులు బొల్లు రాంప్రసాద్, ఏద్దల ప్రభాకర్, కిరణ్ చక్రవర్తి మాచిరెడ్డి యూత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఆది ఆంధ్ర కాలనీలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య, ఎంఆర్‌పిఎస్ ఆది ఆంధ్ర కాలనీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో 2024 పదో తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయి 7వ ర్యాంకుతో పాటు అత్యధిక మార్కులు సాధించిన 36 మంది విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగుల సమాఖ్య డివిజన్ అధ్యక్షులు జడ రాములు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగు రాష్ట్రాల్లో మంచి వక్త, మోటివేటర్‌గా పేరొందిన డాక్టర్ జె సర్దార్ పాపారాయుడు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించి బహుమతులు ఇవ్వడం జరిగింది. విశ్రాంత డి.ఇ.ఒ బొమ్మల యానాదయ్య, ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉచ్చులూరి నిరంజన్, గౌరవ సభ్యులు చదలవాడ నాగభూషణం, మండల అధ్యక్షులు చదలవాడ కోటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి తలారి అశోక్ , మంచికలపాటి చినబాబు, ముప్ప వరపు అశోక్, చదలవాడ శ్యాంప్రసాద్ , ఎమ్మార్పీఎస్ నాయకులు చదలవాడ వినయ్, జంగిలి బన్నీ ఉన్నారు.



మాట్లాడుతున్న వక్తలు

గీతకార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని చిన్న చెరుకూరు గ్రామంలో భార్యాభర్తలు అన్నం నరసయ్య, భాగ్యమ్మలు ప్రమా దవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఈ నెల 23వ తేదీ మృతి చెందిన విషయం తెలిసిందే. మరణించిన గీత కార్మికుని కుటుంబానికి నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపక అ ధ్యక్షులు, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్ గౌడ్ పర్యవేక్షణలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ బుధవారం రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయాన్ని బాధితుల కుమారులు అన్నం రాజేష్, రాకేష్‌లు అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నడవడి ముత్యం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల రామకృష్ణయ్య గౌడ్, తాతా సుబ్బారావు గౌడ్, బండ్ల మహేష్ గౌడ్, జానా రామచంద్ర య్య గౌడ్, జానా పరంధామయ్య గౌడ్, ఉన్నారు.





'ఆరుముళ్ల'కు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-వెంకటాచలం : మండలంలోని చౌటపాలెంకు చెందిన ఆరుముళ్ల మురళి ఎన్‌టిఆర్ స్మారక జాతీయ పురస్కారం అందుకున్నారు. హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్‌లో సేవా రంగంలో పనిచేస్తున్న కవుల కళాకారులు అలాగే సినిమా కళాకారులకు సమాజంలో సేవలందించిన వారికి జాతీయ పురస్కారం లభించింది. ఇందులో భాగంగా పర్యావరణం పరిరక్షణకు, సమాజ సేవ కార్యక్రమాలు చేయుచున్న వారికి గాను ఎన్టీఆర్ స్మారక జాతీయ పురస్కారం ఛైర్మన్ టీ.డీ జనార్దన్, ఎన్టీఆర్ లెటరే చేర్ వైబ్ సెట్ కమిటీ పాలిట్ బ్యూరో సభ్యులు ఆరుముళ్ళ మురళి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పురస్కారం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

జక్కా వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, వ్యవసాయ, రైతాంగ , కార్మిక రంగాల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన అనేక పోరాటాలను ముందుండి నడిపించిన పోరాటయోధుడు జక్కా వెంకయ్య అని మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావులు పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా బుధవారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున ముఖ్యఅతిథులుగా వారిరువురు హాజరయ్యారు. బాలాజీనగర్ ప్రాంతంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో కార్యదర్శి మూలం రమేష్‌తో కలిసి మాజీ శాసన సభ్యులు జక్కా వెంకయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి రాష్ట్ర కమిటీ తరపున శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధాంతాన్ని, ఆచరణను మేళవించి అమలు చేసి చూపిన మహోన్నత వ్యక్తి జక్కా వెంకయ్య అన్నారు.తన జీవిత పూర్తి కాలాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసి నిస్వార్థంగా త్యాగమూర్తిగా పని చేసిన మహోన్నతుడు జక్కా వెంకయ్య అన్నారు.

రూరల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో

రూరల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో ఆయా ప్రాంతాల సిపిఎం శాఖల ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య 6వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్లో జక్కా వెంకయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , పార్టీ రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్యలు పాల్గొన్నారు. రూరల్ ఒకటవ డివిజన్ శుభానగర్ లోను, రెండవ ,మూడవ డివిజన్ పరిధిలోని సిపిఎం కార్యాలయాల్లో జక్కా వెంకయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 17 వ డివిజన్ గొల్లపాలెం, అపోలో సెంటర్లలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.18 19 డివిజన్లో, 21వ డివిజన్ఉమ్మారెడ్డి గుంట సెంటర్ల వద్ద సైతం మజ్జిగ చలివేంద్రలు ఏర్పాటు చేశారు. 24వ డివిజన్‌లో జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించడంతోపాటు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 25 వ డివిజన్ బుజ్జబుజ్జ నెల్లూరులో, 26వ డివిజన్ డ్రైవర్స్ కాలనీ ఒకటవ బిట్టు, రెండవ బిట్టు, అయ్యప్ప గుడి ఆటో సెంటర్ ప్రాంతంలో జక్కా వెంకయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సిఐటియు రూరల్ నాయకులు పూల మాలలు వేసి నివాళి అర్పిం చారు. 30 డివిజన్ కొత్తూరులో, మల్లాయగుంటలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి జక్కా వెంకయ్యకు నివాళి అర్పించారు. 31 వ డివిజన్ రామ్ కోటయ్య నగర్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. 32 డివిజన్ డై కాస్ట్ రోడ్డు సెంటర్లో జక్కా వెంకయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. 36,37,38,41వ డివిజన్ల లో జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్లు ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యాలయం, జిజిహెచ్ ప్రాంతంలో సుధాకర్, దయాకర్‌ల సౌజన్యంతో జిజిహెచ్ ఆవరణంలోని ప్రసూతి విభాగంలో గర్భిణులకు జక్కా వెంకయ్య వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బ్రెడ్, ఆరటి పండ్లు పంపిణీ చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, ఎండి అబ్దుల్ అజీజ్, కిన్నెర కుమార్, కొండ ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్, ఎస్ కే రుబియా, వీర్ల శ్రీనివాసులు, ఎస్కే షాహినాబేగం, డి సంపత్ కుమార్, కండే కోటేశ్వరావు, బి.నాగేశ్వరావు, ఎం సుధాకర్, ఖలీల్, జే తిరుపాల్, ఎం మాలకొండయ్య, ఈ ఎస్ బాబు, శాఖ కార్యదర్శులు ఎస్కే సర్దార్, పి శ్రీనివాసులు, ఎస్కే సుధీర్, కే కామయ్య , ఎస్ కే ఇర్ఫాన్, పి శ్రీనివాసులు, డి రాజా, ఎస్కే అహమ్మద్, ఎస్ కే జాకీరా, సిహెచ్ హజరత్ అయ్యా, ఎస్కే రహీం, ఎం ముత్యాలు, ఆర్ వి రావు, వై ఈశ్వరయ్య, జయ ప్రకాష్, వెంకీ, కట్టా సుబ్రహ్మణ్యం, ఏ లక్ష్మీపతి, జి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు డి సుబ్బారెడ్డి ఎండి రఫీ అహ్మద్, మళ్లీ సింహగిరి, నాగార్జున, నజీర్ ప్రసాద్, నరసింహారెడ్డి ,శంకర్, సర్వేనెంబర్, వెంకట్, గౌస్ ఫిర్, తిమ్మయ్య, దయాకర్, హమీద్, నౌషాద్, శాన్వాస్, ఏ క్బాల్, గయాజ్, భాషా భాయ్, ఏడుకొండలు, శ్రీనివాస్ రెడ్డి , శర్వాన్, సుధాకర్, సందాని వసంతమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి ఛారిటీస్‌లో :జక్కా వెంకయ్య ఆరవ వర్ధంతి సందర్భంగా జక్క వెంకన్న కుటుంబ సభ్యుల సహకారంతో ప్రగతి చారిటీస్ లోని అనాథ బాలలకు, మానసిక వికలాంగులకు పౌష్టికాహారం నిత్యావసర సరుకుల వితరణగా అందజేశారు. తొలుత జక్కా వెంకన్న దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరకాల దయాకర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి చంద్రారెడ్డి, నగర్ కమిటీ సభ్యులు ఏ శ్రీనివాసులు, స్వరాజ్ బాబు, సురేష్, శివ, వెంకయ్య, చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు. 15, 45 వ డివిజన్లలో జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఎస్‌కె మస్తాన్‌బి, కత్తి పద్మ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలం : మండలంలోని తిక్కవరపాడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య ఆరో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఓడూరు వెంకట కృష్ణయ్య, సిఐటియు మండల కార్యదర్శి జి.ఇరగలయ్య, పి సుధాకర్ పాల్గొన్నారు.

ముత్తుకూరు : మండల కేంద్రంలో కామ్రేడ్ జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా ముత్తుకూరు శాఖ ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.కామ్రేడ్ జక్కా వెంకయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాధయ్య, ముత్తుకూరు సిపిఎం శాఖ కార్యదర్శి చేవూరు మల్లికార్జున, విజయ్ కుమార్, సురేష్, వెంకటేశ్వర్లు, పెంచలయ్య పాల్గొన్నారు.



29వ డివిజన్‌లో..



24వ డివిజన్‌లో..



ముత్తుకూరులో..



వెంకటాచలంలో..



30వ డివిజన్‌లో..



బుజబుజ నెల్లూరులో..



సిపిఎం రూరల్ ఆఫీస్‌లో..



డ్రైవర్స్ కాలనీ



జిజిహెచ్‌లో..



15, 45 డివిజన్లలో..



ములుముడి సెంటర్‌లో..



ప్రగతి చారిటీస్‌లో..



ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో..

పేదల పక్షాన వెంకన్న పోరాటం : వివిఎస్ఆర్



జెక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బాల్యం నుంచి మరణించే వరకు మార్క్సిస్టుగా జీవించిన గొప్ప నేత జక్కా వెంకయ్య అని, ఆయన ఆయన అవిశ్రాతంగా పేదలపక్షాన పోరాడారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పే ర్కొన్నారు. మండలంలని నరుకూరు లో బుధవారం జ క్కా వెంకయ్య 6 వర్ధంతి వేడుకలు జరిగాయి. సిఐటియు జిల్లా నాయకులు మారుబో యిన రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీని వాసరావు, అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కఠారి అజయ్ కు మార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపక నేతల్లో జక్కా వెంకయ్య ప్రముఖులు అని తెలిపారు. పుచ్చలపల్లి సుందర య్య, డాక్టర్ రామచంద్రా రెడ్డిలతో కలిసి వెంకయ్య పెరిగారని శ్రీనివాసరావు తెలిపారు. సిపిఎం జిల్లా కార్య దర్శి మూలం రమేష్ మాట్లాడుతూ వెంకయ్య జీవితాంతం సమసమా జం కోసం జీవించాన్నారు. ఇంకా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కఠారి అజయ్ కు మార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీవివి ప్రసాద్, మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య మాట్లాడారు. వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. 500 మంది నిరుపేదలకు అన్నదానం చే శారు. పేడూరులో వెంకయ్య ఆధ్వ ర్యంలో గ్రామ శాఖా కార్యదర్శి ఈ పూరు లక్ష్మయ్య మజ్జిగ చలివేంద్ర ఏ ర్పాటు చేశారు.

దాతల కోసం ఎదురు చూపు..


చికిత్స పొందుతున్న బాధితుడు

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక కావలి రోడ్డులో ఉన్న ఎస్‌టి కాలనీకి చెందిన ఇండ్ల సుబ్రహ్మణ్యంకు డెంగీ సోకింది. బతుకు దెరువు కోసం సుబ్రహ్మణ్యం నెల్లూరుకు వెళ్ళాడు. అక్కడ జ్వరం రావడంతో నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చూపించుకున్నాడు. పరిస్థితి పూర్తిగా విషమించడంతో తెలిసినవారు తిరుపతిలోని ఒక ప్రయివేటు వైద్యశాలకు తీసుకువెళ్లి చెప్పగా తిరుపతి కిమ్స్‌కు తరలించారు. అక్కడ మెదడుకు రక్తప్రసరణ ఆగిపోయింది అని నిర్ధారించారు. వైద్యం చేస్తూ ఉండగానే కోమాలోకి వెళ్లిపోయిన సుబ్రమణ్యం కుటుంబానికి వైద్యం చేయించే స్థోమత లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబం ఉంది. దాతలు స్పందిస్తే కానీ సుబ్రహ్మణ్యం ప్రాణాలతో బయటపడే పరిస్థితి కనిపించడం లేదు. బాధితుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏమీచేయలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. కాయకష్టం చేసి కుటుంబానికి పట్టెడు అన్నం పెట్టే కుటుంబ యజమాని అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో సుబ్రహ్మణ్యం కుటుంబం విలవిల్లాడిపోతోంది. దాతలు స్పందించి సుబ్రమణ్యం ప్రాణాలు కాపాడాలంటూ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం చేయదలచిన వారు ఈ నెంబర్‌కు (9000304341 సుధాకర్) ఫోన్‌పే చేయగలరని, బ్యాంకు ద్వారా సాయం చేసేవారు ఈ అకౌంట్ నెంబరు ఎస్‌బిఐ 34025512690, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0011118 ఉదయగిరి బ్రాంచ్ పంపగలరని వేడుకుంటున్నారు.

చంద్రబాబును కలిసిన కావ్య క్రిష్ణారెడ్డి



ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును కావలి టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అమెరికా నుండి తిరిగి వచ్చిన చంద్రబాబును కావ్య క్రిష్ణారెడ్డి హైదరాబాద్‌లో కలిసి, బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. కావలిలో భారీ మెజారిటీతో గెలిచి కానుకగా ఇస్తానని, టిడిపి జెండా ఎగురవేస్తామని క్రిష్ణారెడ్డి చంద్రబాబుకు తెలిపారు. స్థానిక రాజకీయ పరిణామాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఖాయమని చంద్రబాబుక్రిష్ణారెడ్డికి తెలిపారు.

1న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-అనంతసాగరం : జూన్ 1వ తేదిన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు బుధవారం మండల ప్రజా అభివృద్ధి అధికారి తాజ్‌మహమ్మద్ తెలిపారు. ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని పలు శాఖలపై సమీక్ష సమావేశం జరుగుతుందన్నారు. కనుక జెడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు, మండల అధికారులు పాల్గొనాలని కోరారు.

అసత్య సమాచారమిస్తే చర్యలు

ప్రజాశక్తి-కావలి : సోషల్ మీడియాలోని గ్రూప్‌లలో ఎవ్వరూ కూడా ఒక వర్గాన్ని గానీ, ఒక పార్టీని గానీ, ఒక వ్యక్తిని గానీ రెచ్చగొట్టే విధంగా తప్పుడు సమాచారం ఇస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి. ఎం వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రతిఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

మీటర్లను జియోట్యాగింగ్ చేయాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లోని విద్యుత్ మీటర్లకు పంచాయతీ కార్యదర్శులు జియో ట్యాగింగ్ చేయాలని ఇఒపిఆర్‌డి ఎస్ మల్లికార్జున్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన విద్యుత్ మీటర్లను పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు జియో టాకింగ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పలు సూచనలు చేశారు. మంచినీటి పథకాలు, వీధిదీపాలు, పంచాయతీ భవనాల విద్యుత్ మీటర్లను, వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. మండలంలో 241 మీటర్లు ఉన్నాయని ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కార్యదర్శులను ఆయన ఆదేశించారు.

రైతులకు అవగాహన సదస్సు



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో బుధవారం రైతులకు పిఎం ప్రణామ్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వి.రవికుమార్ మాట్లాడుతూ భూసార పరిరక్షణతోనే భూమాతకు రక్షణ అని భూసార పరిరక్షణలో భాగంగా రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తూ పంట మార్పిడి ద్వారా పురుగుల తెగుళ్ల సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వరికుంటపాడు వ్యవసాయ సహాయకుడు కుంభ చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులకు కావాల్సిన పచ్చిరొట్ట విత్తనాలు జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనాలను 50శాతం సబ్సిడీపై రైతు భరోసా కేంద్రం వద్ద పొందవచ్చని తెలిపారు. అవగాహన సదస్సులో పలువురు రైతులు పాల్గొని పలు సూచనలు సలహాలు తెలుసుకున్నారు.

బాల్య వివాహాలపై నివారణపై అవగాహన



ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని మంచాలపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్లో బుధవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేసుకోవాలన్నారు. చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని ఆమె అన్నారు. తల్లిదండ్రులు బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని ఆమె వివరించారు. అంగన్‌వాడీ వర్కర్స్, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీ జాతీయ రహదారి పక్కన ఉన్న గిరిజన కాలనీ పక్కనే రెండు పశువులు చనిపోయిన పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సెక్రెటరీ బత్తల రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోవూరు పల్లి పంచాయతీ పరిధిలో గిరిజన కాలనీ పరిధిలో రెండు పశువులు చనిపోయి దుర్వాసన వస్తుందని గిరిజన కాలనీవాసులు పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇంతవరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దానిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భోజన నిర్వాహకులతో ఎంఇఒ సమీక్ష



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల స్థాయి మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు నిర్వహించారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండలంలోని 69 ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మండల విద్యాశాఖ అధికారి అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో ప్రభుత్వ ఉద్దేశం వారికి పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందించడం అని, ప్రతి పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్యనిర్వాహకులు మెనూ ప్రకారం రుచికరమైనది ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థుల సంఖ్యను బట్టి తగు మోతాదులో వండిపెట్టి, నూనెలు కూరగాయలు ఇతర వస్తువులను వేస్తూ రుచి కరమైన భోజనం చేయాలని చేశారు. అలాగే మధ్యాహ్న భోజన మెనూ అనగా ప్రతిరోజు పిల్లలకు ఏమేమి వండుతున్నామనేది ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. పేరెంట్స్ కమిటీ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మధ్యాహ్న భోజన మెనూ తల్లిదండ్రులకు తెలపాలన్నారు. కార్యక్రమంలో ఆరేటి చిన్నకృష్ణయ్య, ముబీనా, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలో కావలి పట్టణం జనతాపేటకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎల్.ఉ.ఆర్.లీలావతి మనవరాలు జె.వర్షిత పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. అనంతరం బుడంగుంటలో క్యాన్సర్ వ్యాధితో మంచాన పడి ఉన్న గిరిజన మహిళకు సంయుక్త నృత్య కళానిలయం [illegible] నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం నెల్లూరు పట్టణం నివాసులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులు కె.శ్రీనివాసరావు - ఎన్ సి.లలిత దంపతులు [illegible] పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎగ్ బిర్యానీ భోజనాన్ని [illegible] సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో [illegible] విద్యార్థులకు బిర్యానీ భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా పుట్టినరోజు, పేదలకు భోజనం వితరణ చేసిన దాతలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

వైభవంగా ధ్వజారోహణ

ప్రజాశక్తి కోవూరు : శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజు బుధవారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి [illegible] పర్యవేక్షించారు. ధ్వజారోహణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పాటూరు వాస్తవ్యులు పుత్తా శివకుమార్, వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

జక్కా వెంకయ్య చరిత్రకారుడు

- వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు - 'జక్కా'కు ఘన నివాళులర్పించిన నాయకులు - పలుచోట్ల రక్తదానాలు, అన్నదానాలు, చలివేంద్రాలు ఏర్పాటు


మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అనేక ప్రజా ఉద్యమాలలో ప్రజలకు అండగా నిలిచి తనకంటూ చరిత్రలో ఒక అధ్యయనాన్ని ఏర్పరుచుకున్న చరిత్రకారుడు జక్కా వెంక్కయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పల్లిపాడు గ్రామంలో జక్కా వెంకయ్య గ్రంథాలయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులతో కలిసి జక్కా వెంక్కయ్య చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లిపాడు గ్రామం సిపిఎంకు కంచుకోటగా 40 సంవత్సరాలు గతంలో ఉందని, అలాంటి గ్రామంలో దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి స్మారక భవనం పేరిట గొప్ప తలంపుతో జక్కా వెంకయ్య గ్రంథాలయాన్ని సొంత నిధులతో నిర్మించి అందించడం గొప్ప విషయమన్నారు. వారి కుటుంబీకులు దువ్వూరు శివకుమార్ రెడ్డి, దువ్వూరు రవీంద్ర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జక్కా వెంకయ్య పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి వారికి అండదండగా ఉంటూ పేదల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన అనేక పోరాటాలలో భూమిలేని నిరుపేదలకు వేలాది ఎకరాలు పంచి పెట్టారన్నారు. బడుగు బలహీనర్గా అభివృద్ధి కోసం నిత్యం పరితపించే వారని తెలిపారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని పోరాట పటిమను అలవరుచుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో సిపిఎం బలంగా తయారవ్వాలని నేటి పాలకులు తప్పులను ఎండగట్టే విధంగా సిపిఎం ఉండాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు టివివి ప్రసాద్, అల్లాడి గోపాల్, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి, రామ్‌మోహన్ రెడ్డి, పల్లిపాడు శాఖ కార్యదర్శి వెంకటశేషయ్య, నాటరి శివ, వెంకటేశ్వర్లు, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.


గూడ్‌షెఫెడ్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-కోవూరు : జక్కా వెంకయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. బుధవారం పడుగు పడుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో జరిగిన జక్కా వర్ధంతిని పునస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, వేణు, రత్నం, కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా కోవూరు మైథిలి సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. జక్కా వెంకయ్య చిత్రపటానికి కామ్రేడ్ జక్కా శేషమ్మ, పచ్చి పాల శ్రీనివాసులురెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యుడు గండవరపు శేషయ్య, నాయకులు సుబ్బారావు, పెద్దబ్బయ్య, బాబు, బుజ్జయ్య, ఆఫ్రోజ్, మలికార్జునరెడ్డి, విజయకుమార్, హుమయున్, నజీర్, మణి, చాన్‌బాషా, కాలేషా, దస్తగిరి, రత్నమ్మ, ఫాతిమా, చిన్నమ్మ, హరి, శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : జక్కా వెంకయ్య ఆశయాలను కొనసాగిస్తామని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యాల గురునాథం అన్నారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో ఆయన ఆరో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున ప్రారంభించారు. కార్యక్రమంలో పోతంశెట్టి శ్రీనివాసులు, జానీబాషా, మునీర్ అహ్మద్, మొలతాటి శ్రీనివాసులు, ఖాదర్ బాషా, దత్త శ్రీ కోటయ్య, పులిమల్లయ్య, ప్రభాకర్, కొమ్మి శ్రీనివాసులు పాల్గొన్నారు.


బుచ్చిలో..


దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : మండల కేంద్రంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం సిపిఎం నేత జక్కా వెంకయ్య 6వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వంటేరు సుధాకర్, గోపసాని రమేష్, మందా మహేష్, గోపసాని మధు, గొల్లపల్లి వెంకటరమణ, పెరికల మాల్యాద్రి, గురజాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు చల్లా మాల్యాద్రి, గోపసాని కిష్టయ్య, గోపసాని రవి, గొల్లపల్లి రామయ్య, బత్తల వెంకయ్య, తదితరులు జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.


అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని కేఫ్ సెంటర్‌లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, గాడి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా, మండల కమిటీ సభ్యులు వేము పెంచలయ్య మాట్లాడారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, పెంచలనాయుడు, తిరుపాలు, వెంకటేష్, సమియల్, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.


మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : పేదల పక్షపాతి పోరాటాల యోధుడు జక్కా వెంకయ్య అని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల కార్యదర్శి శ్యామలమ్మ, మూలి ప్రమీల, నందవరం శాఖ నాయకులు మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు ఇమామ్ ఖాసీం, ఖాజాహుస్సేన్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : సింహపురి కమ్యూనిస్టు యోధులు జక్కా వెంకయ్యకు ఉదయగిరి సిపిఎం మండల కమిటీ ఘన నివాళులర్పించారు. బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఎ జక్కా వెంకయ్య 6వ వర్ధంతిని మండల కమిటీ పలువురు ప్రజాసంఘాల నాయకులు అనుబంధ సంఘాలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపిటిసి కాకు విజయ, వైద్యులు శ్యాంప్రసాద్, దస్తగిరి అహ్మద్, కాకు వెంకటయ్య, రామిరెడ్డి, రంతుజాని, సుబ్బారెడ్డి, రామకృష్ణ, కోడె రమణయ్య, పందిళ్ళ వెంకటేశ్వర్లు, సానుభూతిపరులు పాల్గొన్నారు.


కావలిలో..

ప్రజాశక్తి-కావలి రూరల్ : అమరజీవి జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సీనియర్ నాయకులు వి.మల్లికార్జునరావు పూలమాలాలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి మధుసూదన్ రావు, బి కిష్టయ్య, ఎస్‌కె అమీర్ భాషా, కె.చెన్నయ్య, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మవీన్, క్రాంతి కుమార్, తదితరులున్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో... జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్య జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు టి.మాల్యాద్రి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పేముల సీతారామయ్య, కెవిపిఎస్ నాయకులు కె.జాన్, సిఐటియు నాయకులు ఎస్‌కె అమీర్ భాషా, మధు, కుమార్, సుధాకర్, తదితరులున్నారు.


ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌ఎ జక్కా వెంకయ్య కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపక నేతల్లో ఒకరు అని సిపిఎం నాయకులు కొనియాడారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్ (సిపిఎం కార్యాలయంలో) వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ముందుగా జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, జిల్లా కౌలు రైతుసంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య, నందా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని అన్నారెడ్డిపాలెం తదితర గ్రామాలలో సిపిఎం ఎంపిటిసి కుడుముల మోహన్ ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య 6వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జలదంకిలో..

ప్రజాశక్తి-జలదంకి : జక్కా వెంకయ్య 6వ వర్ధంతి వేడుకలు జలదంకి మండలంలోని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జలదంకి గ్రామంలో సురే చెంచురెడ్డి భవనంలో ఆయన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడారు. ముందుగా జక్కా వెంకయ్య చిత్రపటానికి గ్రామ కార్యదర్శి మేలంగి ఆంథోనీ బాబు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అదేవిధంగా బ్రాహ్మణక్రాక గ్రామంలో గడ్డం మాల్యాద్రి గడ్డం విజయలక్ష్మి ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య స్మారక సభ నిర్వహించారు. గ్రామ సీనియర్ నాయకులు రావి మాల్యాద్రి, రైతుసంఘం మండల నాయకులు గడ్డం మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక కమిటీ సభ్యులు కుట్టుబోయిన శ్రీనయ్య, ఎన్ వెంకయ్య పాల్గొన్నారు.


అల్లూరులో...

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలోని బసవారెడ్డి శంకరయ్య స్మారక భవనంలో జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎర్ర చేతపుచ్చుకొని గీతాలు పడారు. టౌన్ కార్యదర్శి షేక్ రహీద్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాటి భాస్కర్, తలారి లక్ష్మయ్య, యద్దల చిన్నయ్య, నేతగాని రమణయ్య, నేతగాని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని రైతులు ఈరోజు రెండు పంటలు వేసుకుంటున్నారంటే ఆ ఘనత జక్కా వెంకయ్యకు చెందుతుందని సీనియర్ నాయకులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగి చిలకపాటి వెంకయ్య తెలిపారు. జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా బుధవారం బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో మండల సిపిఎం నేత జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానే నివాళులర్పించి స్వీట్స్‌ను మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిలకపాటి వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దమ్ము శంకరయ్య, యు యానాదయ్య, పొట్లూరి శ్రీనివాసులు, మండల సిఐటియు వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కె బాదుల్లా, విశ్వనాథరావుపేట కార్యదర్శి ఎస్.రామయ్య, కార్మికులు బ్రహ్మయ్య, డబ్బేరు శ్రీధర్, కార్తీక్, కామ్రేడ్స్, బేల్దారు కార్మికులు పాల్గొన్నారు.


వెల్లంటి గ్రామంలో...

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మాజీ ఎంఎల్‌ఎ, జిల్లాలో వేలాది మందికి భూమి ఇళ్ల స్థలాలు పోరాడి సాధించిన యోధుడు జక్కా వెంకయ్య 6వ వర్ధంతి సందర్భంగా బుధవారం నెల్లూరు రూరల్ మండలం వెల్లంటి గ్రామంలో పంచాయతీ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం 26 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మండల కమిటీ నాయకులు పూడిపర్తి జనార్ధన్, పాత వెల్లంటి సర్పంచ్ పాదర్తి రాధ, పల్లవరపు చెంచయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, ఐద్వా నాయకురాలు పాదర్తి నాగభూషణమ్మ, వన్నం రామచంద్రయ్య, పాదర్తి నారాయణ, పాదర్తి మస్తానయ్య, పాదర్తి మధు, జువ్వల రాగయ్య, తదితర నాయకులు, కార్యర్తలు, పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

పొట్టేపాలెం గ్రామంలో ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, ముత్యాల ఆదయ్య, పి.మనోహర్ తదితరులు పాల్గొని జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

సౌత్‌మోపూర్‌లో బాలుఆదిశేషయ్య, అచ్చి అనంతయ్య, పేరత్తూరు నాగరాజు, నాగభూషణం, తదితరులు పాల్గొని జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

కందమూరు గ్రామంలో పర్చూరు ప్రభాకర్, బిజ్జం బాబిరెడ్డి, పోలేపల్లి పెంచలయ్య తదితరులు పాల్గొని జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

మట్టెంపాడు గ్రామంలో గుంటి.నాగరాజు, ఎం.వెంకట సుబ్బయ్య, సిహెచ్ పెంచలయ్య తదితరులు పాల్గొని జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. దొంతాలి గ్రామంలో శ్రీపతి వెంకయ్య, శ్రీపతి వెంకట శేషయ్య శ్రీపతి అబ్బయ్య తదితరులు పాల్గొని జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్రజాశక్తి-కావలి : టి.వి.ఎస్ (తోట వెంకట శేషయ్య) మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు టి.వి.ఎస్.ట్రస్ట్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ తోట.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని పసుపులేటి సుధాకర్ చారిటబుల్ హాస్పిటల్ వద్ద ప్రముఖ వైద్యులు, కావలి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ నీలయ్య, ప్రభాకర్ నాయుడు చేతుల మీదుగా పేద మహిళా వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్టు కోశాధికారి వేములపాటి.మాధవ సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ టి.వి.ఎస్. ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు పట్టణంలోని పట్టణ పరిసర ప్రాంతాలలోనూ తన తండ్రి తోట.వెంకటశేషయ్య జ్ఞాపకార్థం 2019లో ట్రస్ట్ నెలకొల్పి, తన సొంత నిధులతో కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో గొడుగులు పంపిణీ, వలస కార్మికులకు భోజనాలు, పోలీసులకు ఫుడ్ ప్యాకెట్స్, మహిళలకు కుట్టు మిషన్లు, మున్సిపల్ కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, గిరిజనులకు పంచలు, చీరలు, దుప్పట్లు, అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచులు, ఉచితంగా అందజేస్తూ, ఇటీవల సర్వాయపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్లో రక్తదాన శిబిరం నిర్వహించి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ ట్రస్ట్ కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసానిచ్చారు. పట్టణంలోని సీనియర్ వైద్యులైన ప్రభాకర్ నాయుడు చేతులమీదుగా వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన వేములపాటి మాధవని అభినందించారు. 'తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని', తండ్రి పేరుపై ట్రస్ట్ నెలకొల్పి సేవా కార్యక్రమాలు చేయడమనేది తండ్రికి ఇచ్చే ఘననివాళులు అని, తను జీవించి ఉన్నంతకాలం ఇటువంటి సేవా కార్యక్రమాలు కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు నిరంతరం కొనసాగిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో టివిఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి వేములపాటి.మాధవ, పి.ఆర్.ఒ. ఆనంద్, కాంపౌండర్ సాయి, ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, పి.వి.ఎన్.సుధాకర్, మొగిలిశెట్టి.జమున, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, ఎం.ఎన్.వి. ప్రసాద రావు, జాగో సంస్థ అధ్యక్షులు షేక్.జమీర్, మహిళా వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మవరంలో తనిఖీలు

ప్రజాశక్తి అనంతసాగరం

మండలంలోని బొమ్మవరం గ్రామంలో బుధవారం తహశీల్దార్ నరసింహారావు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో అల్లర్లు జరగకుండా పోలీసులు 144సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రమేష్, పోలీసులు పాల్గొన్నారు.

కోవూరులో సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వి భాస్కరరావు పాల్గొన్నారు. సివి రామన్ జీవిత చరిత్రగురించి పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో 20మంది పిల్లలు, జి వి కృష్ణారెడ్డి, కల్పన, లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.